జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 19-6-2025 పేజీలు : 6

# పల్లెల్లో స్థానిక సందడి

పెద్దపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఈ నెలాఖరు వరకు విడుదలయ్యే అవకాశాలు ఉండడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొన్నది. వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వివిధ వర్గాల ప్రజలను, కుల సంఘాల నాయకులను కలుస్తూ తమకు మద్దతు ఇవ్వాలని అడుగుతున్నారు. గత ఏడాదిన్నరగా స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పుడు, అప్పుడు అంటూ ఊరిస్తూ వస్తుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులతో పాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు ఎదురుచూస్తున్నారు.

గ్రామ పంచాయతీ పాలక వర్గాల గడువు గత ఏడాది ఫిబ్రవరి రెండవ తేదీతో ముగిసింది. జిల్లా, మండల పరిషత్ పాలక వర్గాల పదవీకాలం గత ఏడాది జూలైలో ముగిసింది. అలాగే మున్సిపల్ పాలకవర్గాల పదవీ కాలం ఈ ఏడాది జనవరి నెలాఖరులో ముగిసింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాల గడువు ఫిబ్రవరిలో ముగియగా వారి పదవీ కాలాన్ని ప్రభుత్వం ఆరు నెలల వరకు పొడిగించింది. 2023 నవంబర్‌లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికార కాంగ్రెస్ పార్టీ తమ అధికారంలోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగ, విద్యా పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో గ్రామ పంచాయతీలు, ఆ తర్వాత మండల, జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలను సకాలంలో నిర్వహించ లేదు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థలతో పాటు, ఉద్యోగ, విద్యా పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలనను తీసుకువచ్చింది.

రిజర్వేషన్లు కల్పించే విషయమై గడిచిన ఏడాది సెప్టెంబర్ అక్టోబర్ మాసాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించింది.




## అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామికం

**పౌర హక్కుల సంఘం నాయకులను బేసరత్తుగా విడుదల చేయాలి**

**పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి**



**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి), జూన్ 18:**
నిజ నిద్దారణను వెళ్తున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులను పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టులు చేయడం అప్రజాస్వామీకం అని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి లు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ పరిధిలో పని చేయాల్సి ఉండగా ప్రజా ఆమోదం లేకుండ ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ప్రయత్నం చేయగా పెద్ద దన్వాడ ప్రజలు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద దన్వాడ ప్రజలపై అక్రమ కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిజనిద్దారణ కు వెళ్తున్న వారిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడాన్ని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు . అదుపులోకి తీసుకున్న వారిని దేశరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు నిజనిద్దారణ కు అవకాశం కల్పించి ప్రజాస్వామ్య హక్కులను కాపాడే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించాలని కోరారు.

## నిర్వాసితులతో అధికారుల తీరు సరికాదు

**వేములవాడ, జూన్ 18 :**
ప్రత్యర్థి దేశాలతో యుద్ధం చేసే సమయంలో వ్యవహరించే విధంగానే వేములవా డ ప్రధాన రహదారి విస్తరణ నిర్వాసితులతో అధికారులు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు వేములవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనరసింహారావు మాట్లాడు తూ రోడ్డు వెడల్పు నిర్వాసితులతో అధికారులు వ్యవహరించిన తీరు పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు వెడల్పు లో భాగంగా ఇండ్లు, భవనాలు కోల్పోతున్న నిర్వాసితులకు తగి న పరిహారం అందించకుండానే, వారికి తగినంత సమయం ఇవ్వకుండానే తెల్లవారుజామునే ప్రొక్రెయిన్లతో వచ్చి కూల్చివేతలు ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇళ్లలోని సామగ్రిని తరలించక ముందే వందలాది మంది పోలీసులతో వచ్చి బలవంతంగా ఇళ్లు కూల్చివేయాల్సినంత అవసరం ఏం వచ్చిందని నిలదీశారు.

## బొగ్గు గనులలో కొనసాగుతున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని , జూన్ 18 (ప్రజా జ్యోతి)**
సింగరేణి బొగ్గు గనులలో ముందస్తు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు కొనసాగుతున్నాయి.బుధవారం సింగరేణి ఆర్జీవన్ జిఎం కార్యాలయంతో పాటు ఆర్జీవన్ జియం కార్యలయంతో పాటు జిడికె 1ఇంక్లైన్,2అండ్ 2ఏ,11 ఇంక్లైన్,సివిల్,ఎక్స్ ప్లోరేషన్,ఏరియా వర్క్ షాప్,ఏరియా హాస్పిటల్,జివిటిసి,సెక్యురిటి డిపార్ట్మెంట్,సిఎస్పి లలో ఉద్యోగులచే సాముహిక యోగా కార్యక్రమాలు నిర్వహించారు. యోగ ద్వారా దీర్ఘకాలిక వ్యాదులు నయం అవుతాయని రోగనిరోధకత శక్తి పెరుగుతుందని,ఉద్యోగులలో ఏకాగ్రత పెరిగి విధుల నిర్వహించు సమయంలో రక్షణతో విధులు నిర్వహిస్తారని,ఆరోగ్యంగా ఉండటం ద్వారా విధులకు సక్రమంగా హాజరు అవుతారని,ప్రతి ఒక్కరు తప్పని సరిగా ప్రతి రోజు యోగా కోసం తగిన సమయం కేటాయించాలని యోగా సాధకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సిఎంఓఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్,జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు,ఇంటర్నల్ ఆడిట్ ఫైనాన్స్ మేనేజర్ మోహన్ రావు,పర్చేస్ అధికారి భీమా,డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు,సీనియర్ పిఓ హనుమంత రావు,జిఎం ఆఫీస్ సిబ్బంది,యోగ శిక్షకులు అన్నపూర్ణ,జ్యోతి పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం





**కొనరావుపేట:జూన్.18(ప్రజా జ్యోతి)** మండలంలోని సుద్దాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధిక మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు కచ్చకాయల బ్రదర్స్ నగదు పురస్కారం తో పాటు మెమెంటో లను అందజేశారు ఈ సందర్భంగా కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల తెరవకముందే పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు ప్రజా ప్రభుత్వంలో అందజేయడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు పిల్లలను చదివించి ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే విధంగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అదేవిధంగా మంచి మార్కులు తెచ్చుకున్న ఐదుగురు విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను పోయి మన గ్రామానికి అమ్మ నాన్నలకు మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా ఇప్పుడు మొదలు పెడుతున్న పదవ తరగతి విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించాలని కోరారు ఈ ప్రోత్సాహంతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదిగి గ్రామం తో పాటు పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు అధిక మార్కులు సాధించిన విద్యార్థులు అలువాల సాయి తేజ మూడు వేల ఐదు వందలు అలిపిరి అశ్వం రెండు వేల ఐదు వందలు అల్వాల అజయ్ రెండు వేలు జాగిరి ప్రణయ్ వెయ్యి రూపాయలు రొక్కం హర్షవర్ధన్ వెయ్యి రూపాయలు పదివేల నగదు పురస్కారంతోపాటు బహుమతులు మరియు మేమెంటోలు అందజేశారు ఈ కార్యక్రమానికి దాతలుగా కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య సుద్దాల మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఇందులో మండల విద్యాధికారి మురళి నాయక్ ప్రధానోపాధ్యాయురాలు మంజుల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గంగాధర్ మహేష్ మల్లేశం సంతోష్ నీరజ పంచాయతీ కార్యదర్శి అభిలాష్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కాశ వేణి మహేష్ విద్యా కమిటీ చైర్మన్ మాజీ ఉపసర్పంచ్ ఎర్రబెల్లి నాగరాజు మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి విజయ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దొబ్బల దేవయ్య ఉప్పుల గంగయ్య పల్లి బుచ్చిరాములు వంగాల శ్రీనివాస్ మంగళగిరి శ్రీనివాస్ బుర్ర రమేష్ దొబ్బల సామేలు సుంకరి రెడ్డి బొడ్డు రమేష్ పాల్గొన్నారు

## మైసమ్మ గుడి పునర్నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**గోదావరిఖని , జూన్ 18 (ప్రజా జ్యోతి)**
రామగుండం నియోజక వర్గం బసంత్‌నగర్ రైల్వే బ్రిడ్జిపై ఉన్న మైసమ్మ గుడి పునర్నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ పరిశీలించారు.ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా ఆలయం మరింత విస్తృతంగా,సమగ్రంగా నిర్మించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆయన సతీమణి మనాలి రాజ్ ఠాకూర్,పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేసినందుకు పాలాభిషేకం



**చొప్పదండి, జూన్ 18(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం లో రైతు భరోసా కింద తొమ్మిది వేల కోట్ల రూపాయలను ఏకధాటిగా విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. చొప్పదండి మండలం కట్నపెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో గ్రామ ప్రజలు, రైతులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ ,ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాజేందర్,గాజంగి రాములు, కట్టెకోల తార, రమేష్, కదారి శంకర్,బండారి అంజి, గ్రామ శాఖ అధ్యక్షులు గన్ను సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భార్యతో గొడవపడి కెనాల్లో దూకిన యువకుడు

**హుజురాబాద్, జూన్ 18, ప్రజా జ్యోతి :**



భార్యతో గొడవపడి ఓ యువకుడు కాకతీయ కాలువలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం... నల్గొండ జిల్లా నకిరేకల్ కు చెందిన శివరాత్రి సైదులు గత కొంతకాలంగా హుజురాబాద్ ప్రాంతంలో బావుల తవ్వకాల్లో పనిచేస్తున్నాడు. ఇటీవల భార్యతో గొడవ జరగడంతో ఆమె కుటుంబ సభ్యులు సైదులు ను మందలించడంతో మనస్థాపానికి గురై బుధవారం సాయంత్రం కాకతీయ కాలువలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డట్లు వారు తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో అపస్మారక స్థితి ఉన్న సైదులు కాపాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఏఈగా పేదోట జగదీష్ బాబు ఎంతో సేవ చేశాడు

### మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్




**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 18**
పేదోట జగదీష్ బాబు పంచాయతీరాజ్ శాఖ ఏ ఈగ ఎంతో సేవ చేశాడని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురు బుధవారం రోజున మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఆయన 58వ జన్మదిన వేడుకల్లో ఘనంగా ఆయన సేవలను కొనియాడుతూ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు పూలమాలలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ చక్రవర్తిడీఈలు రవీందర్ దేవేందర్ ఎంపీడీవో పూర్ణచందర్ ఎంపీ ఓ మహమ్మద్ రఫీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఘాజనవేన సదయ్య వివిధ గ్రామాల మాజీ ఎంపిటీసీలు సర్పంచులు పేర్లు అసిస్టెంట్లు గ్రామ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు

## బాల శివప్రసాద్ ఎన్నో ఉన్నతమైన పదవులు పొంది ప్రజల కోసం వార్తలు రాయాలి

### బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్ధన్ రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 18**
బాలే శివప్రసాద్ ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు గా ఎన్నిక కావడం పట్ల బిజెపి పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్ధన్ రెడ్డి తో పాటు పలువురు బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఆయనను శాలువాలతో సన్మానిస్తూ స్వీట్లు పంపించేశారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ముల్కోజు వెంకటేశ్వర్లు కాల్వ రాధాకృష్ణారెడ్డి అల్లం రాజయ్య దేవేందర్ ఎండి రఫీ ఏబీవీపీ నాయకుడు రాగుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అధిక ఫీజులు వసూలు చేస్తే ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి



**చొప్పదండి ,జూన్ 18 (ప్రజా జ్యోతి):** అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో చొప్పదండి లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ విద్యాసంస్థల్ని సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనియెడల మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డు, ఎలక్ట్రిక్ స్కూటీలుఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగంపై సమీక్ష చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు .విద్యారంగం గాడి తప్పిందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేవని అన్నారు.ప్రభుత్వ గురుకులాలకు బెస్ట్అవైలబుల్ పాఠశాలలకు బిల్లులు చెల్లించక అందులో చదివే విద్యార్థులు ఇంటి వద్ద ఉండే పరిస్థితి ఉందని చెప్పారు .పాఠశాల,కళాశాలలో, యూనివర్సిటీలలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. గురుకులాలు మోడల్ స్కూల్లో, కేజీబీవీ లలో నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.విద్యార్థులు లేరనె సాకుతో ప్రభుత్వం 12వన్ని గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని మార్చుకోవాలని, రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ పాఠశాల,కళాశాలల గుర్తింపు రద్దు చేసే విధంగా కఠిన చట్టం తేవాలని సూచించారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్, రామ్, రేవంత్, ప్రశాంత్, శ్రీకాంత్, కృష్ణ, రఘు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్యకు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్-18:-** చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు ఆసుపత్రిలో డైట్ కాంట్రాక్ట్ కేటాయించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు డైట్ కాంట్రాక్ట్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , సుల్తానాబాద్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ , పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# వ్యయ నియంత్రణలో సింగరేణికి గుర్తింపు

### జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక - 23న రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు ప్రధానం

### హాజరుకానున్న సింగరేణి సిఎండి



**గోదావరిఖని , జూన్ 18 (ప్రజా జ్యోతి)**

సింగరేణి వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు ప్రతిష్టాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపికమెగా పరిశ్రమల విభాగంలో మూడో స్థానానికి ఎంపికైంది.సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.దేశంలో పార్లమెంటు చట్టం ద్వారా ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది.సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది.2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సిఎంఎ బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు.సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి,నేషనల్ కంపెనీ లా అప్పీలెట్ ట్రిబ్యునల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్.జె.ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు.ఈ నెల 23న సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో బహుమతి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.అదే రోజు విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు.ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ హర్షం వ్యక్తం చేశారు.సింగరేణి ఉద్యోగులు,అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు.ఛైర్మన్ గానే కాక,డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న ఎన్.బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు.ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు.ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు.బొగ్గు,ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి,ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి.భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడి గా కొంటుండేవారు,స్పేర్ పార్ట్స్ కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు.ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు.గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు.ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. సింగరేణిలో అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్ఎపి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా,అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి.బొగ్గు అమ్మకాలు,సింగరేణికి కావలసిన యంత్రాలు,వస్తువుల కొనుగోళ్లు,సింగరేణి పొందే సేవలు,కార్మికుల జీత భత్యాలు,అలవెన్స్ లు,బోనస్ లు ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయాన్ని నియంత్రించగలిగారు.

# నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు వరకు ఏడు కోట్ల రూపాయలతో నూతనంగా రోడ్డు వేసేందుకు ప్రణాళికలు**

**మానేరు నది వద్ద ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీయవద్దు**

**మానేరు వాగు పై హై లెవెల్ వంతెన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తో కలిసి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్-18:-** నిర్దేశిత గడువు లోగా హై లెవెల్ వంతెన నిర్మాణం పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం ఓదెల మండలం లోని రూపు నారాయణపేట గ్రామం వద్ద మానేరు వాగు పై 80 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన హై లెవెల్ వంతెన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మానేరు వాగు పై హై లెవెల్ వంతెన 80 కోట్లతో ప్రభుత్వం చేపట్టి పనులు ప్రారంభించిన సందర్భంగా స్థానిక ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వంతెన ప్రాముఖ్యత దృష్ట్యా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారులకు సూచించారు. వంతెన నిర్మాణ పనులను సంబంధిత ఈఈ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. 940 మీటర్ల మేర బ్రిడ్జి నిర్మాణం, 2 కిలోమీటర్ల వరకు అప్రోచ్ రోడ్డు పనులు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అప్రోచ్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు కు 3 కిలోమీటర్ల మేర గ్యాప్ ఉందని, ఇక్కడ కూడా రోడ్డు వేసేందుకు 7 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసే లోపు సంబంధిత రోడ్డు సిద్ధం చేస్తామని అన్నారు. రోడ్డు విస్తరణ, అప్రోచ్ రోడ్డు నిర్మాణం పనులకు అవసరమైన భూమి త్వరగా సేకరించేందుకు స్థానిక రైతులు సహకరించాలని, ప్రజల సహకారం ఉంటే వేగవంతంగా పనులు పూర్తి చేయడానికి సాధ్యం అవుతుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,ఓదెల మండల ప్రజల చిరకాల ఆకాంక్ష రూపు నారాయణపేట వద్ద మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం ప్రారంభించనుందని అన్నారు. 40 గ్రామాల ప్రజలకు ఈ వంతెన చాలా ఉపయోగ పడుతుందని, వరంగల్ వెళ్లేందుకు 20 కిలో మీటర్ల దూరం తగ్గిపోతుందని, అత్యంత ప్రాధాన్యత అంశంగా ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పరిగణించాలని అన్నారు. ప్రజలకు లాభం జరుగుతుందో ఆలోచించి కలెక్టర్ అద్భుతం గా పని చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఓదెల ప్రాంతం చివరి ఆయకట్టు ప్రాంతమని, సాగు నీరు అందదని అన్నారు. ఇసుక రీచ్ లో నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఇసుక తీసేందుకు అనుమతించవద్దని అన్నారు. రూపు నారాయణపేట రీచ్ తప్ప గతంలో మిగిలిన అన్ని రీచ్ లలో ఇసుక తీశారని, ఇసుక తీసిన చోట పొలాలు ఎండి పోయాయని మా దగ్గర ఎండి పోలేదని అన్నారు. ప్రజలలో చైతన్యం రావాలని, మన ప్రాంతం సాగునీరు త్రాగు నీటికి ఇబ్బందే లేకుండా ఉండాలంటే ఇసుక తీసుకుని వెళ్ళవద్దని అన్నారు. సన్న వడ్లకు వానాకాలంలో 1100 కోట్ల బోనస్ వేస్తే ఒక పెద్దపల్లి నియోజకవర్గానికి మాత్రమే 60 కోట్ల బోనస్ ప్రభుత్వం చెల్లించిందని, యాసంగి లో మరో 31 కోట్ల రూపాయలు త్వరలో జమ అవుతాయని అన్నారు. గతంలో దసరా వరకు వడ్ల పైసలు జమ కాకపోయేవని, నేడు 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు.ఈ సమావేశంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,ఆర్.అండ్.బి ఈ. ఈ .భావ్ సింగ్, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తి మహిళా సంఘాల గ్రేడింగ్ పకడ్బందిగా అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - నిర్దేశించుకున్న బ్యాంక్ లింకేజ్ రుణ లక్ష్యాలకు డిసెంబర్ నాటికి చేరుకోవాలి**

**సెర్ప్ కార్యకలాపాల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి), జూన్-18:-** స్వశక్తి మహిళా సంఘాల పని తీరు ఆధారంగా గ్రేడింగ్ పకడ్బందిగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ఫ్ కార్యకలాపాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ స్వశక్తి మహిళా సంఘాలకు నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు బ్యాంక్ లింకేజ్ రుణాలను డిసెంబర్ నాటికి పంపిణీ చేయాలని అన్నారు. పెద్దపల్లి ఎన్.పి.ఏ లను సున్నా చేసేందుకు కృషి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు పక్కా నిబంధనల ప్రకారం గ్రేడింగ్ విధానం అమలు చేయాలని అన్నారు. గ్రేడింగ్ ను ర్యాండం గా క్రాస్ చెక్ చేయాలని, నిబంధనలో ప్రకారం గ్రేడింగ్ అందుతుందో లేదో పరిశీలించాలని అన్నారు. మహిళా సంఘాల సమావేశం, మినెట్స్ కాపీలను రేపటి వరకు పంపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సెర్ఫ్ లో సిసి పై చాలా ఫిర్యాదులు వస్తున్నాయని, వెంటనే సమావేశం నిర్వహించి పని తీరు సరి చేసుకునేలా చూడాలని లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. స్త్రీ నిధి రుణాల రికవరీ పై దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టు పెండింగ్ పనులు జూన్ 20 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు కుట్టు కూలీ చెల్లింపులు ప్రభుత్వం విడుదల చేసిందని, వీటిని ప్రతి మహిళకు చేరేలా చూడాలని అన్నారు. ఏక రూప దుస్తులలో నెల రోజుల వరకు ఎటువంటి సమస్య వచ్చినా మళ్ళీ మహిళా సంఘాలతోనే కుట్టిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ప్రోటోకాల్ పాటించడం పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి) జూన్-18** ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రోటోకాల్ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు ఏ పార్టీతో ఉన్నారు అనే అంశంతో సంబంధం లేకుండా నిబంధనల ప్రకారం ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి తప్పనిసరిగా వారిని ఆహ్వానించాలని అన్నారు. జిల్లాలో ప్రతి శాఖ పరిధిలో చేసిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు గత సంవత్సర కాలంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను ఆహ్వానించిన ఆధారాలను (ఫోన్ రికార్డింగ్, స్క్రీన్ షాట్ , వాట్సప్ మెసేజ్ స్క్రీన్ షాట్, ఆహ్వాన పత్రిక ...) మొదలైనవి జూన్ 21 మధ్యాహ్నం 3 గంటల వరకు కలెక్టరేట్ హెచ్ విభాగానికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్ర మాలకు అమలు చేసే ప్రోటో కాల్ రూపొందించే అంశంలో తప్పనిసరిగా అదనపు కలెక్టర్ సంతకం ఉండాలని అన్నారు. పెండింగ్ కోర్టు కేసులు, సమాచార హక్కు చట్టం దరఖాస్తుల వివరాలను కూడా అందించాలని కలెక్టర్ అన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్స్ పెండింగ్ పెట్టవద్దని ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. కలెక్టరేట్ విధులకు సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి చట్టం

**రెండు నెలల్లో దరఖాస్తులను విచారణ చేసి పరిష్కరించాలి**

**రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసిన రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్**



**చిగురుమామిడి జూన్ 18 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికే భూభారతి చట్టం 2025ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని, భూ సమస్యలు ఉన్న రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో తాసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్,ఆర్డీఓ మహేశ్వర్ లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు భూ సమస్యలు ఉన్న రైతులతో మాట్లాడారు.దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను రెండు నెలల్లో విచారణ చేసి పరిష్కరించే దిశగా రెవిన్యూ అధికారులు నిరంతరం పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులకు రైతుల నుంచి అనుహ్య స్పందన లభిస్తుందని తహసీల్దార్ అడిషనల్ కలెక్టర్ కు వివరించారు.రామంచ గ్రామంలో 154దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించినట్లు పేర్కొన్నారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి, రైతులతో మాట్లాడారు.మాష్టిన్ కాలనీలో ఉన్న నిరుపేదలకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని దర్శనం నలగొండ అడిషనల్ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆర్ఐలు అరుణ్,తార,రైతులు వంటకాల సంపత్ రెడ్డి, కొండం మహిపాల్ రెడ్డి,దొబ్బల బాబు,దొబ్బల బిక్షపతి,కాత తిరుపతి, వరుగుల ఐలయ్య,కూన రాజమౌళి,సిద్దెంకి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్ - అట్టహాసంగా జగిత్యాల టీడబ్ల్యూజేఎఫ్ మహాసభ**



**జమ్మికుంట, జూన్18( ప్రజాజ్యోతి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. జర్నలిస్టులలంతా ఐక్యంగా ఉండాలని, సమస్యల పరిష్కారానికి సమిష్టిగా ప్రయత్నం చేయాలని అన్నారు. బుధవారం జగిత్యాలలోని దేవి గార్డెన్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జగిత్యాల జిల్లా తృతీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న మాట వాస్తవమేనని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. జర్నలిస్టులలో ఐక్యత లోపం ఉందని, ఐఎంఏ లాగా జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. జగిత్యాలలో జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు. జడ్పీ మాజీ ఛైర్మన్ దావా వసంత సురేష్, మున్సిపల్ తాజా మాజీ ఛైర్ పర్సన్ అలవాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ...ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు అండగా ఉండాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అంతకు ముందు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ...రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి ఏ మాత్రం బాగా లేదని, ఇటు యాజమాన్యాలు, అటు ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయినా జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోవడం లేదని, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని మామిడి సోమయ్య కోరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్లాల జైపాల్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టీవీ సూర్యం, మాజీ జెడ్పీటీసీ మహేష్, బీఆర్ఎస్ నాయకురాలు అనురాధ, సింగిల్ విండో ఛైర్మన్ మహిపాల్ రెడ్డి, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నక్క విజయ్ కుమార్, డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్లా శ్యామ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ద్యావర సంజీవ రాజు తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా జరిగిన ఈ మహాసభలో పలువురు సీనియర్ జర్నలిస్టులను శాలువా, మెమొంటోతో సత్కరించారు. అనంతరం ఫెడరేషన్ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. అంతకు ముందు ఇటీవల మరణించిన పలువురు జర్నలిస్టులకు సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించారు.

# మోడీ పాలనలో దేశం పురోగమిస్తోంది



**కోనరావుపేటబీజూన్. (ప్రజా జ్యోతి)**ప్రధాని మోడీ పాలనలో దేశం పురోగమిస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు మీరియాల్కర్ బాలాజీ అన్నారు. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో 11 ఏళ్ల మోడీ పాలన లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రధాని మోడీ ప్రపంచ దేశాలకు భారతదేశం ఒక రోల్ మోడల్ గా చేశారన్నారు. ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ప్రపంచమే మోడీ వైపు చూస్తుందన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా ప్రధాని మోడీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలతో మోడీ పాలనపై ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, బొల్లారం తిరుపతి,బర్కాం రమేష్ రావు, కృష్ణస్వామి,లోకుర్తి శంకర్, జిన్న రమేష్,పరశురాములు, వేణు,అభి,అమృత,రవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్లకు సిపి తనిఖీ

## ప్రో-యాక్టివ్ పోలీసింగ్‌ను పటిష్టంగా అమలు చేయాలి - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్ 18:** ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఈరోజు పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పుష్పగుచ్చ లను అందజేసి స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ....పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు. రాత్రి వేళల్లో వాహనతనిఖీలు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారుల తో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సీపీ గారు సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అలాగే పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీ లో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నేరా పరిశోధన దర్యాప్తు లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మణ్ రావు తో పాటు, సిసి హరీష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లెనిన్ నగర్‌లో కమ్యూనిటీ అవగాహనా కార్యక్రమం

## చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## గోదావరిఖని 1 టౌన్ ఇంద్రసేన రెడ్డి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 18:** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లెనిన్ నగర్ లో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ అవగాహనా కార్యక్రమం ఏర్పాటుచేసి గంజాయి మత్తు పదార్థాల అలవాట్లపై అవగాహన, దొంగతనాలు, చైన్స్ స్నాచింగ్ ల అప్రమత్తతపై, , వాహనాల ధ్రువీకరణ పత్రాలు, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై అవగాహనా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ... రాత్రి పూట ఇతర రాష్ట్రాల నుండి కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చివరగా ఉన్న ఇండ్లలలోని మహిళా పై ఉన్న ఆభరణాల దొంగతనాలకు పాల్పడుతున్నారు కావున జాగ్రత్తగా ఉండాలని తెలిపారుఇతర రాష్ట్రాల నుండి వచ్చి పగటి సమయంలో స్టూల్స్, చైర్స్, చాపలు, ఇతర వస్తువులు అమ్ముకుంటూ తాళం వేసిన ఇండ్లను గుర్తించి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంది కనుక అనుమానాస్పదంగా కనిపించిన ఆడవాళ్ల, వ్యక్తుల వివరాలు అడగాలన్నారు. బయటకు వెళ్లే సమయంలో మహిళలు తమ నగలు కనిపించకుండా మెడలపై నుంచి చున్ని గాని, చీర కొంగు గాని కప్పుకోవాలనీ, కొంతమంది యువత గంజాయికి బానిసలుగా మారి నేరాలకు పాల్పడుతూ భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుందన్నారు. గంజాయి మత్తులో కుటుంబ సభ్యులపై దాడులకు పాల్పడడం, జల్సా లకు డబ్బుల కోసం దొంగతనాలకు పాల్పడడం, గొడవలకు, దాడులకు పాల్పడడం జరుగుతుందనీ, మీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి అమ్మిన, సేవించిన, సరఫరా చేసిన, నిల్వ చేసిన, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ఏదైనా సమాచారం ఉన్నట్లయితే డయాల్ 100, లేదా స్థానిక పోలీసుల గాని సమాచారం అందించాలని కోరారు. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు మీ మీ వాహనాలకు ధ్రువీకరణ పత్రాలు, ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ ట్రాన్స్ డ్రైవింగ్ చేసి ప్రమాదాల గురై యువత కుటుంబాలకు తీరని నష్టం కలిగిస్తున్నారన్నారు. ప్రతి వాహనానికి నెంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని లేని వాహనాలు సీడ్ చేయడం జరుగుతుందన్నారు. మైనర్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం. మైనర్ కు వాహనాలు చేదైన ప్రమాదానికి గురైతే వాహన యజమానులపై కూడా చట్టపరమైన నేరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఇంట్లో ఉన్న (ఆడ, మగ) పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలి. పిల్లలు ఫోన్ లను విపరీతంగా ఉపయోగిస్తూ సోషల్ మీడియా పరిచయాలతో ప్రేమ పేరుతో జీవితం నాశనం చేసుకోవడం జరుగుతుంది. కావున తల్లితండ్రులు పిల్లల ప్రవర్తన, కదలికలు, స్నేహితుల పై దృష్టి సారించి గమనిస్తూ ఉండాలన్నారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకుండా, ఏదైనా నేరం జరగకుండా ముందస్తుగా సమాచారం అందించిన, ప్రజల రక్షణకు తమ వంతు సహకారం అందించిన వారికి పోలీసులు ఎల్లప్పుడూ సహాయంగా అందుబాటులో ఉంటుంది అని సీఐ హామీ ఇచ్చారు.

# 133.8 కిలోల గంజాయి దగ్ధం



**కరీంనగర్ క్రైం,జూన్ 18 ,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల్లో స్వాధీనం చేసుకున్న 133.8 కిలోల గంజాయిని బుధవారం ధ్వంసం చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు.మానకొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో ఉన్న వెంకటరమణ ఇన్సినేటర్‌లో పోలీస్ కమీషనర్ సమక్షంలో డ్రగ్ డిస్పోసల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ గంజాయిని దహనం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీలు వేణుగోపాల్, విజయ్ కుమార్,ఇన్స్పెక్టర్లు పుల్లయ్య, సంజీవ,రజినీకాంత్,ఇన్సినరేటర్ ప్లాంట్ కు చెందిన తిరుపతి ప్రభాకర్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కిలో 180 గ్రాముల గంజాయి పట్టివేత



**కరీంనగర్ క్రైం,జూన్ 18 ,ప్రజాజ్యోతి:**
అక్రమంగా కిలో 180 గ్రాముల గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు,ఈ సందర్భంగా వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బిల్ల కోటేశ్వర్ మాట్లాడుతూ కొంటు అనిల్ కుమార్(19),నీర్ల వంశీ కృష్ణ(25) అనే వ్యక్తులు కరీంనగర్ ప్రయాణ ప్రాంగణంలోని అవుట్ గేట్ వద్ద కరీంనగర్ వన్ టౌన్ పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా ఇద్దరితో పాటు గంజాయితో ఉన్న బ్యాగ్ పట్టుకున్నామన్నారు. బ్యాగ్ లో వారి వద్ద నుండి కిలో 180 గ్రాముల గంజాయిని ఒక సెల్ ఫోన్ ను స్వాధీన పరుచుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచినట్లు సీఐ తెలిపారు,ఈ ఘటనలో చకచక్యంగా వ్యవహరించిన ఎస్సైలు రాజయ్య, శేఖర్, భాస్కర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శంకర్, కానిస్టేబుల్ సతీష్, మహిపాల్ రెడ్డి,హరీష్ లను పోలీస్ కమిషనర్ గౌస్ అలం అభినందించారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశానికై ఎంపిక పోటీలు

## ప్రారంభించిన మండల విద్యాధికారి సిరిమల మహేష్



**కాల్వ శ్రీరాంపూర్**
**ప్రజా జ్యోతి జూన్ 18**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో క్రీడా పాఠశాలల ప్రవేశానికి ఎంపిక పోటీలను మండల విద్యాధికారి సిరిమల మహేష్ బుధవారం రోజున ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రశాంత్ రెడ్డి కుమార్ దుర్గాప్రసాద్ మనిమాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు